TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 150 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.24.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## గ్లోబల్‌గా ఎదగాలనే సింగరేణి ప్రయత్నం అభినందనీయం



అమృత్ తెలంగాణ: సింగరేణి సంస్థ గ్లోబల్‌గా ఎదగాలని ప్రయత్నం చేయడం అభినందనీయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో నిర్మించిన సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో భట్టి మాట్లాడుతూ.. మైనింగ్‌లో సింగరేణికి ఉన్నంత అనుభవం ఏ ఇతర కంపెనీలకు ఉండదన్నారు. విద్యుత్ ఉత్పాదన రంగంలో సైతం సింగరేణి అడుగు పెట్టిందన్నారు. కాలానుగుణంగా మార్కెట్‌ను తట్టుకొనేందుకు సింగరేణి సంస్థ ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలన్నారు. ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ పవర్ స్టేషన్లకు సింగరేణి నుంచి బొగ్గు పంపిణీ జరుగుతోందని తెలిపారు. మార్కెట్‌లో ఉన్న పోటీని తట్టుకోవాలంటే ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాపర్, గోల్డ్ మైన్‌కు సంబంధించి కర్నాటకలో సింగరేణి సంస్థ అడుగు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులకు వేలంపాటలు నిర్వహిస్తే ఒక్క బొగ్గుబావి కూడా తెలంగాణ నుంచి బయటకు పోకుండా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. జైపూర్‌లో ఇప్పటికే సింగరేణి విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి అడుగులు వేస్తోందన్నారు. బహుముఖంగా సింగరేణి విస్తరించేందుకు ప్రణాళిలతో ముందుకు వెళ్తున్నామన్నారు. సామాజిక అంశాలను పరిశీలించి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. సింగరేణి సంస్థ మన అందరిదని, కంపెనీని లాభాల బాటలో నడిపించడానికి యాజమాన్యం కృషి చేయాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సుమారుగా 85వేల మంది వరకు ఉపాధి పొందుతున్నారన్నారు. సభ ప్రారంభానికి ముందు సింగరేణి సంస్థ 135 వసంతాలు పూర్తి చేసుకొని 136వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అనంతరం జేవీఆర్ ఓసీని సందర్శించారు. సింగరేణి అధికారులతో సమీక్ష జరిపారు. కిష్టారం గ్రామంలోని ఓసీలో బంకరు కారణంగా పలు కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ డిప్యూటీ సీఎం భట్టిని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్‌దత్, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రం సింగ్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, సత్తుపల్లి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, పీవోలు ఎస్వీర్ ప్రహ్లాద్, ఏఎంసీ చైర్మెన్ దోమ ఆనంద్‌బాబు, గిద్దంగుల చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నకేశవరావు, కమల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## జీవో 252లో పలు లోపాలు ఉన్నాయి: TWJF



అమృత్ తెలంగాణ: హైదరాబాద్: రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ల జారీ ప్రభుత్వం జారీ చేసిన విధానాన్ని స్వాగతిస్తున్నామని, కానీ జీవో 252లో పలు లోపాలు ఉన్నాయని సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) కోరింది. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ను కలిసి టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేసింది. ప్రధానంగా ఈ జీవోలో జర్నలిస్టులను వర్గీకరించారని లేఖలో పేర్కొన్నారు. రిపోర్టర్లకు అక్రెడిటేషన్, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు పేరుతో గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. దీని మూలంగా డెస్క్ జర్నలిస్టులకు నష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తీరుతో రైల్వే పాసులను జర్నలిస్టులు కోల్పోయారు. ఆర్టీసీ ద్వారా ఇచ్చే రాయితీ టోల్గేట్ ఫీజు కారణంగా 75 శాతం నుంచి 50 శాతానికి తగ్గిందన్నారు. ఇప్పుడు జీవో 252 ద్వారా డెస్క్ జర్నలిస్టులు మొత్తం బస్సు పాస్ ఫెసిలిటీని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డెస్క్ జర్నలిస్టుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వారి ఆందోళన సరైనదిగా ఫెడరేషన్ భావిస్తోందని స్పష్టం చేసింది. ఇకపోతే కొత్త జీవో 252 మూలంగా చిన్న, మధ్య తరహా పత్రికలు అక్రెడిటేషన్ లను కోల్పోతున్నాయి. అక్రెడేషన్ కార్డులు కూడా గతంతో పోలిస్తే భారీగా తగ్గించారు.. ఈ నిర్ణయంతో వందలాదిమంది వర్కింగ్ జర్నలిస్టులకు కార్డులు అందకుండా పోతాయని తెలిపారు.

కావున ఈ విషయాలను పరిశీలించి జీవో 252 ను సవరించాలని, తద్వారా డెస్క్ జర్నలిస్టులు, చిన్న,మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని, అతి టిడబ్ల్యూజేఎఫ్ కోరుతోంది. అర్హులైన వారందరికీ అక్రిడే షన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగా దీర్ఘకాళికంగా పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాలు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య విధానాన్నే జర్నలిస్టులకు అమలు చేయాలనీ, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా వసతి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వానికి టిడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి చేసింది.

## నిన్నటి వరకు ఓ లెక్క...రేపటి నుంచి మరో లెక్క



అమృత్ తెలంగాణ:"రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకే క్షేత్రస్థాయిలో ప్రజలు పట్టం కడతారు.. ఇది సహజం.. కానీ ప్రస్తుత రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యం చెందడంతో 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించారు. ఇక గ్రామాల్లో నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క ఉండబోతుంది.." అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లకు మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సన్మాన సభ నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో కేటీఆర్ ప్రసంగించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకున్నంత మెజార్టీ రాలేదన్నారు. ఈ క్రమంలో సహకార ఎన్నికలు నిర్వహిస్తే రైతులు కర్రు కాల్చి వాతపెడతారన్న భయంతో సహకార ఎన్నికలను రద్దు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. సీఎంకు దమ్ముంటే.. వెనుక నుంచి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకొచ్చి ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నోటీసుల డ్రామా ఆడుతున్నారని అన్నారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని చెప్పారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. నదీ జలాలపై ముఖ్యమంత్రికి అవగాహన శూన్యమన్నారు. సాగునీటి శాఖ మంత్రికి నీళ్లపై కనీస అవగాహన లేదని, ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేర్ అయి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తాను' అని తప్పించుకోవడాన్ని తప్పుబట్టారు. మరో మంత్రిని ఉద్దేశించి 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ అడుగుతుంటే.. దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులపై ప్రభుత్వం అశ్రద్ధ వహిస్తోందన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు



అమృత్ తెలంగాణ దేశానికి అన్నం పెట్టే రైతే దేశానికి నిజమైన వెన్నెముక అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రైతుల శ్రమ, త్యాగాలే దేశ అభివృద్ధికి పునాదిగా నిలిచాయని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా రైతులకు టీపీసీసీ తరపున అన్నదాతలకు . జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షానే నిలిచి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, గిట్టుబాటు ధర, సాగునీటి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలిపారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్రంలోని బీజేపీ హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం అమలు, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నట్టు వివరించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న సిద్ధాంతంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## మహిళలకు భరోసా.. బాధితులకు న్యాయం




అమృత్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఎల్లప్పుడూ మహిళకు అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో తెలంగాణ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో "నారీ న్యారు..హియర్ హర్ ఔట్" పేరుతో బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి తరలివచ్చిన మహిళల నుంచి ఆమె నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగిన ఈ విచారణలో దాదాపు 100 మందిపైగా మహిళలు తమ సమస్యలను వివరించారు. ప్రధానంగా గృహ హింస, ఉద్యోగ ప్రదేశాల్లో వేధింపులు, వివక్ష, ఆర్థిక మోసాలు, సైబర్ క్రైమ్ తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయి.

ఎన్ఆర్ఐ వేధింపులపై ప్రత్యేక దృష్టి

బాధితుల సమస్యలను విని, తగు పరిష్కారాలు సూచించిన అనంతరం అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, ఉమెన్ సేఫ్టీ డీసీపీలు డాక్టర్ లావణ్య, టి.ఉషా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారితో కలిసి చైర్‌పర్సన్ మాట్లాడారు. ఫిర్యాదుల్లో అధిక శాతం గృహ హింస కు సంబంధించినవే ఉన్నాయని, అందులోనూ నిందితులు ఎన్ఆర్ఐలు ఉన్న కేసులు ఎక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఆవేదనను విని, వారికి త్వరతగతిన న్యాయం చేకూర్చేందుకే వివిధ విభాగాలను భాగస్వామ్యం చేస్తూ.. ఈ బహిరంగ విచారణ ఏర్పాటు చేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై తక్షణమే నివేదికలు సమర్పించాలని, బాధితులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ, సభ్యులు షాహిన్ అఫ్రోజ్, ఈశ్వరి బారు, శుద్ధం లక్ష్మి, గద్దల పద్మ, కొమ్ము ఉమాదేవి యాదవ్, ఏ.రేవతిరావు, జిల్లా సంక్షేమ శాఖాధికారులు అక్కేశ్వర్ రావు, రాజేందర్, రమేష్, ప్రవీణ్ కుమార్, ఆర్.కోటాజీ, జి.ఆశన్న, ఇలియాజ్ అహ్మద్, వివిధ శాఖాధికారులు, వివిధ జోన్‌ల పోలీస్ అధికారులు, సఖి నిర్వాహకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జీవో 252ను సవరించాలి

అమృత్ తెలంగాణ జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో అనేక లోపాలున్నాయనీ, వెంటనే వాటిని సవరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. సోమవారం సమా చార శాఖ డైరెక్టర్ కిషోర్‌బాబు, అడిషనల్ డైరెక్టర్ జగన్‌ను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజే శారు. కొత్తగా అక్రిడిటేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిసున్నామనీ, ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంకకు కతజ్ఞతలు తెలియ జేశారు. అయితే జీవోలో పొందుపరిచిన కొన్ని నిబంధనలు జర్నలిస్టులను గందరగోళానికి గురిచే సేలా ఉన్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. జీవో 252లో జర్నలిస్టులను రెండు తరగతులుగా విభజిస్తూ విధానం రూపొందించడం సరికాదని ఫెడరేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు. రిపోర్టర్లకు అక్రిడిటేషన్ అని, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు అని పేర్లు పెట్టి విభజించడం వల్ల డెస్క్‌లో పనిచేసేవారికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం రైల్వే పాసులు రద్దుచేసిందనీ, ఆర్టీసీ బస్సు పాసుల రాయితీ కూడా తగ్గించారని గుర్తు చేశారు. ఇప్పుడు మీడియా కార్డు పేరుతో డెస్క్ జర్నలిస్టులకు బస్‌పాస్ సౌకర్యం బంద్ అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. డెస్కు జర్నలిస్టులకు కూడా రిపోర్టర్ల మాదిరిగానే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొత్త నిబంధనల వల్ల చిన్న, మధ్య తరహా పత్రికలకు సైతం అక్రిడిటేషన్లు దక్కకుండా పోతున్నాయని చెప్పారు. గతంతో పోలిస్తే భారీగా కార్డుల సంఖ్యను తగ్గించారని గుర్తు చేశారు. దీనివల్ల వందలాది మంది వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడ ?టేషన్ అంద కుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాల్సిందేనని టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే నేతలు డిమాండ్ చేశారు. జీవో 252 లోపాలను సవరించి, డెస్క్ జర్నలిస్టులను, చిన్న, మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని కోరారు. కాగా, దీనిపై అదనపు డైరెక్టర్ జగన్ స్పందిస్తూ మీడియా కార్డుల కు, అక్రిడిటేషన్ కార్డులకు ఒకే రకమైన సౌకర్యాలు ఉంటాయని చెప్పారు. డెస్క్ జర్నలిస్టులకు బస్‌పాస్ ఉండదనేది అసత్య ప్రచారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అడ్‌హక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, హెచ్‌యూజే కార్యదర్శి బి జగదీశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, ఉపాధ్యక్షులు బి దామోదర్, డెస్క్ జర్నలిస్టులు ఉపేందర్, మస్తాన్, సురేష్, కిరణ్, నరేష్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను సందర్శించిన నితి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు.



మహిళ స్వయం సంఘాలతో మాట్లాడుతున్న దృశ్యం



నీతి అయోగ్ ఆస్పరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారిని సన్మానిస్తున్న మహిళా సంఘాల నాయకులు

నిర్మల్ జిల్లా డిసెంబర్ 23 అమృత్ తెలంగాణ  నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు, మంగళవారం పెంబి బ్లాకులోని పలు గ్రామాలను సందర్శించారు. పెంబి మండల కేంద్రంతో పాటు, నాగపూర్, మందపల్లి, కోసగుట్ట, శెట్పల్లి, జంగుగూడ గ్రామాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడుతూ, వారి విద్యా బోధన, వారికి కల్పిస్తున్న భోజనం, మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకొని జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం, ఫార్మర్ ప్రోడక్ట్ ఆర్గనైజేషన్ లు పరిశీలించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం అమలుతో పెంబి బ్లాకు అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. పెంబి బ్లాకు అభివృద్ధిలో అధికారుల కృషి,

ప్రజల భాగస్వామ్యం గొప్పదని కొనియాడారు. భవిష్యత్తులో పెంబి బ్లాకును మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. మహిళా స్వయం సంఘాలతో ముఖాముఖి చర్చించి, మహిళా సంఘాల ద్వారా పొందిన లబ్ధి, తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. పలువురు, ప్రత్యేక అధికారిని శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు.  ఈ పెంబి బ్లాకు సందర్శనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టి సంక్షేమ అధికారి అంబాజీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ప్రత్యేక అధికారి వెంట ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎఫ్ఓ.



కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వం కలిసిన నూతనంగా బదిలీపై వచ్చిన డీఎఫ్ఓ సుశాంత్ సుఖ్దేవ్ బొబడే.


నిర్మల్ జిల్లా డిసెంబర్ 23 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో  మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను,  తన ఛాంబర్ లో...జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.   జిల్లాకు వచ్చిన డిఎఫ్ఓ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

అనంతరం ఇరువురు సమావేశమై, జిల్లా అటవీ శాఖకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు.


# నాడు గ్రామ సపాయి నేడు గ్రామ సర్పంచ్..రాజ్యాంగ రచయిత అంబేద్కర్ కృషి ఫలితమే బీసీ హక్కులనేత సుంకేటా పోశెట్టి..



నాటి సపాయి నేడు సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం



సర్పంచ్ను సన్మానం చేస్తున్న బీసీ నాయకుడు సుంకేటపోశెట్టి



బీసీ నాయకులు సుంకేట  పోశెట్టి నీ సన్మానం చేస్తున్న సర్పంచులు

నిర్మల్ జిల్లా తనూర్ డిసెంబర్ 23 అమృత్ తెలంగాణ  దేశానికి స్వాతంత్రం రాక పూర్వం ఎస్సీ ఎస్టీ బిసి  మైనార్టీ లకు స్వేచ్ఛ స్వాతంత్రం లేక పోవడంతో కట్టు బానిసలు గా ఉండేవారు ఇలాంటి పరిస్థితి నుండి విముక్తి చేసి బడుగు బలహీన వర్గాలు సకల సామాజిక రంగాల్లో ప్రాతినిధ్యం కలగాలంటే రిజర్వేషను లే ఏకైక మార్గం అని అనాడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించి ఉండకుంటే నేడు సపాయి కార్మికుడు గా ఉన్న ఎస్సి సామాజిక వర్గాల అభ్యర్థి గా తానూర్ మండలనికి చెందిన తొండాలం గ్రామ పంచాయతీ సర్పంచ్ మీరే కార్ మాధవ్ ఎన్నిక కావడం యావత్ బహుజన సమాజం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కు రుణ పడి ఉండాలనీ తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి, పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నాడు. అదె విధంగా భైంసా మండలంలోని, లింగా గ్రామానికి చెందిన గడపాలె సుస్మరాణి, జనరల్ స్థానంలో ఎస్సి మహిళా గెలవడం మన జిల్లాకే గర్వంగా ఉందని ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇ సందర్భంగా ఆయన లింగ గ్రామానికి వెళ్లి జనరల్ స్థానంలో గెలిచిన మహిళ సర్పంచ్ సుస్మరాణి, గడపాలె కు సన్మానించారు. ఇ కార్య క్రమంలో ఉప సర్పంచ్ శంకర్, బీసీ నాయకులు పిరాజి, చంద్రం జంగమే తది తరులు పాల్గొన్నారు

# కిసాన్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం





మెట్ పల్లి రూరల్  అమృత్ తెలంగాణ డిసెంబర్ 23: కిసాన్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వేంపేట్ గ్రామంలోని అంబెద్కర్ కూడలి వద్ద కిసాన్ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ చాకిర్యాల మహేష్ ఉత్తమ రైతులతో కేక్ కట్ చేయించి, వచ్చిన రైతుల్ని కండువాలతో సన్మానం చేసారు. కార్యక్రమంలో వేంపేట్ గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,ఫర్టిలైజర్ డీలర్ తిప్పిరెడ్డి రమేష్ రెడ్డి,రైతులు బద్దం స్వామిరెడ్డి,మారు నరేందర్, కొమ్ముల శేఖర్ రెడ్డి, జెల్ల చిన్న మల్లయ్య, అల్లూరి రాజు, తుమ్మల మహేందర్, నల్ల ప్రభాకర్, బద్దం మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కండువా కప్పి ఆహ్వానించిన  బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్

## అవినీతి కాంగ్రెస్ లో ఉండలేకపోతున్నాం

## మా గిరిజన గూడలను పంచాయతీలుగా చేసిన కేసీఆర్ గారితోనే ఉంటాం



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ భీంపూర్ మండల కేంద్ర మాజీ సర్పంచ్ లింబాజి  గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి సమక్షంలో సొంత గూడు బీఆర్ఎస్ పార్టీలో చేరుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ మడావి లింబాజి నెరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్  నివాసానికి 100 మందితో చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మడావి లింబాజి మాట్లాడుతూ.. అవినీతికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, గిరిజన గూడలను పంచాయతీలుగా చేసిన కేసీఆర్  వెంటే ఉంటామని, ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పోరాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్  అడుగుజాడల్లో నడవడానికే పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పెట్టె ప్రలోభాలకు బీఆర్ఎస్ కార్యకర్తలు మోసపోవద్దని, కేసీఆర్ తిరిగి వచ్చారని, మంచి రోజులు రబోతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మాజీ ఎంపీపీ సంతోష్, నాయకులు కెమ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గంగయ్య, నితిన్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యోగాలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన జుక్కల్ వాసి

అమృత్ తెలంగాణ : మట్టిలో మాణిక్యాలు అటే ఇదేనేమో అనే విధంగా ఉంది. కామారెడ్డి జిల్లా,  జుక్కల్ మండలంలోమారు మూల మండలంలో నిరుపేద రైతు కుటుంబంలో జన్మించి రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతంగా గుర్తించిన జుక్కల్ నివాసిని అయిన గొల్ల అకీరా చిన్ననాటి నుండి యోగాలో ఆసక్తి చూయించింది. తల్లి, తండ్రీ , కూతురు క్షేమం గురించి ఆలోచించి జుక్కల్ మండల కేంద్రంలో పాథలాజికల్ ల్యాబ్ నిర్వహించేవారు. వ్యాపారాలు సరిగా నడవకపోవడంతో తండ్రి తన కూతురు భవిష్యత్తును ఆలోచించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోపాథలజికల్ ల్యాబ్ నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు.  విశ్వ వికాస్ , నిజామాబాద్ ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు.  చిన్నారి తాను చదువుతున్న పాఠశాలలోని యోగ గురువు ఆధ్వర్యంలో మెలుకువలు సాధించి జిల్లా మరియు రాష్ట్రస్థాయి ఆదియోగి పరమేశ్వర డోగా 4వ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్రస్థాయి నాల్గవ యోగ పోటీలు అండర్ టెన్ విభాగం 2025 వ  కాంపిటీషన్ పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయి లో మెరిట్ సాధించి  మొదటి స్థానం పొంది అథ్లెట్ యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ తెలంగాణ ఏ వై పి వై ఎఫ్ నిర్వహించిన గ్లోబల్ ఇండియా యోగ తెరపిస్ట్ అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ యోగ పోటీలు మరియు కార్యకలాపాలు వేదిక భాష్యం బ్లూమ్స్ పాఠశాల మణికొండ బ్రాంచ్ హైదరాబాద్ లో తేదీ 12 -10-2025  బంగారు పతకం సాధించారు. అనంతరం జాతి స్థాయిలో నిర్వహించే యోగాసనం పోటీ  కలకత్తాలో నిర్వహిస్తున్నారు. దీక్షిస్థాయిలో పాల్గొనేందుకు చిన్నారి అకిరా కు అవకాశం లభించింది. ఈ విషయం జుక్కల్ ప్రాంతవాసులకు చాలా శుభదాయకంగా చెప్పవచ్చు. మట్టిలో మాణిక్యాలు ఉంటాయని పెద్దలు అంటూ ఉంటారు. అటువంటి సంఘటన జుక్కల్ మారుమూల ప్రాంతంలో పుట్టిన బిడ్డకు రాష్ట్రస్థాయిలో  ఈ బంగారు పతకం  సాధించడం జుక్కల్ ప్రాంతవాసులు సంతోషంలో ఉన్నారు. ఇటీవలే రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన శుభ సందర్భంగా దేశ స్థాయిలో నీ యోగ పోటీలో పాల్గొనేందుకు డిసెంబర్ 26వ , 27వ తేదీన కలకత్తాలో నిర్వహించే పోటీలో పాల్గొననున్నారు.

తండ్రి తాను నిర్వహిస్తున్న పాథాలజీ ల్యాబ్ ను జిల్లా కేంద్రంలోకి మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం జుక్కల్ ప్రాంతవాసులు చిన్నారి అకిర జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితం సాధించి బంగారు పథకాన్ని సాధించాలని మండల వాసులు దేవుని ప్రార్థిస్తున్నారు. అక్కడినుండి ఇంటర్నేషనల్ స్థాయిలో యోగ కార్యక్రమంలో పాల్గొని పలు పథకాలు సాధించాలని జుక్కల్ మండల ప్రాంతవాసులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రాంత ప్రజల కొరకు చిన్నారి నిత్యం కష్టపడుతూ బుధవారం నాడు నిజామాబాద్ నుండి కలకత్తాకు బయలుదేరుతున్న సందర్భంగా పలువురు అభినందించి శుభాకాంక్షలు చిన్నారికి మొబైల్ ద్వారా సమాచారం తెలియజేశారు. చిన్నారి అకీరా దేశ స్థాయిలో బంగారు పతకం సాధిస్తే జుక్కల్ ప్రాంతంలో ప్రజలు సంబరాలు నిర్వహించేందుకు సన్నాహాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

అమృత్ తెలంగాణ:ప్రజలు ఇళ్ల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జన్నారం మండలంలోని కిస్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ సూచించారు.

లజన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది స్థానిక ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నారు.

# పట్టపగలే టేకు చెట్ల నరికివేత..చడి చప్పుడు లేకుండా మిషన్లతో కలపను చోరీ చేస్తున్న దుండగులు..తమాషా చూస్తున్న అటవీ శాఖ అధికారులు..



టేకు చెట్టును నరికి రోడ్డుపై పడేసిన దృశ్యం



రోడ్డుకు అడ్డంగా పడేసిన దృశ్యం



కోతకు గురైన టేకు చెట్టు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి అటవీ ప్రాంతంలో పట్టపగలే టేకు చెట్లను విచ్చలవిడిగా నరికి వేస్తున్నారు అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొందరు దుండగులు కలప కోసే మిషన్లతో దీన్నే వృత్తిగా ఎంచుకొని టేకు చెట్లను వధిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నారు నర్సాపూర్ జి నుండి కుస్లి, కి వెళ్లే రహదారి వెంట రోడ్డు పైననే టేకు చెట్లను కొట్టి రోడ్డు పై పడేయడం తో వారికి అడ్డు అదుపు లేదన్న విషయం అర్థమవుతుంది రోడ్డు పక్క చెట్లకు భద్రత లేదు అడవి లోపలి ప్రాంతంలో పరిస్థితి ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవాలి ప్రభుత్వాలేమో చెట్ల పెంపకానికి కొన్ని వెయ్యిల కోట్లు ఖర్చు చేస్తుంటే చేతుకొచ్చిన చెట్లను కొందరి ధన లాభం కోసం విచ్చలవిడిగా చెట్లను నరుకుతుంటే పచ్చని అడవిని కాపాడేది ఎవరు అటవీ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించి ఇప్పటికైనా చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యేనే !

## విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి







విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 23: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే రాజకీయాల్లో కొనసాగుతా అనడం విడ్డూరంగా ఉంది.యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా మున్సిపల్ తీర్మానంలో తుంగలో తొక్కి ఎన్నికల్లో లబ్ది కోసం యావర్ రోడ్డు విస్తరణను అడ్డుకున్నారు. ప్రజా ఆస్తులు పరిరక్షించే బాధ్యత ఎమ్మెల్యేకు లేదా సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన ఆక్రమణలు తక్షణమే తొలగించాలి.2008 అనంతరం టైటిల్ లేకుండా నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారు పెట్రోల్ బంక్ పేరిట ఆక్రమణ చేసి నిర్మించిన భవనాలు తక్షణమే తొలగించాలి పెట్రోల్ బ్యాంక్ పేరిట కబ్జాల్లో ఉన్నా.. టైటిల్ లేదని కోర్టు స్పష్టంగా పేర్కొంది యావర్ రోడ్డు 100 ఫీట్లు విస్తరణ చేయాల్సిన ఆవశ్యకత ఉంది.మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే కారణం కాదా అని ప్రశ్నించారు.జగిత్యాల మున్సిపల్ యావర్ రోడ్డును100 ఫీట్ల విస్తరణ చేయాలని తీర్మానం చేస్తే,కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తాదో అని ఏడాదిన్నర నివేదిక తొక్కి పెట్టి, ఎన్నికల్లో లబ్ది కోసం యావర్ రోడ్డు విస్తరణ తెరపైకి తెచ్చారు. 100 ఫీట్ల విస్తరణ చేయాలని ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను టౌన్ ప్లానింగ్ 2017 జూన్ లో ప్రభుత్వానికి సమర్పించారు.ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలు జాప్యం చేశారు.2021 జూన్ 14న 100 ఫీట్ల కోసం జి ఓ 94 ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఎమ్మెల్యే గా ఎన్నికైన రెండేళ్ల తర్వాత 2023 ఆగస్టు లో టీ డి ఆర్ తెర పైకి తీసుకు వచ్చారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఎందుకు విస్తారన చేయలేదు.యావర్ రోడ్డు విస్తరణ చేపట్టడం మీ బాధ్యత కాదా.. అని నిలదీశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 జూన్ 2024 సీ ఏం రేవంత్ రెడ్డికి యావర్ రోడ్డు లేఖ రాశానని దీంతో సీఎం స్పందించి, అధికారులను ఆదేశించగా సుమారు 100 కోట్ల వ్యయం అవుతుందని కలెక్టర్ సిఎం కు నివేదించారనీ గుర్తు చేశారు.యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం అయ్యి ప్రజలకు జవాబు చెప్పలేక ఎమ్మెల్యే ఇప్పుడు కొత్తగా యావర్ రోడ్డు విస్తరణ చేస్త అంటన్నారు . ఇన్నాళ్లు విస్తరణ చేపడుత అంటే అడ్డుకున్నదెవరు చెప్పాలి మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు,ఆక్రమణలు తొలగించాలని అధికాలకు లేఖా రాస్తే ప్రజలకు ఇచ్చే నోటీస్ లో కూడా నా పేరు పెట్టారు.

# సరిహద్దులోనూ అక్రమ రవాణాలను పూర్తిగా అరికట్టాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి**
**డయల్ హండ్రెడ్, షి టీం, పోలీస్ అక్క, సైబర్ క్రైమ్ లపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**గుడుంబా, గంజాయి, అసంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.**
**విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి.**
**గాదిగూడ పోలీస్ స్టేషన్ పరిశీలన.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహారాష్ట్ర సరిహద్దు నుండి అక్రమ రవాణా జరగకుండా పూర్తిగా అడ్డుకట్ట వేయగలరని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా గాదిగూడ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా సిబ్బందిచే ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటడం జరిగింది. సిబ్బందిచే పరేడ్ నిర్వహించి పరేడ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. పోలీసు ప్రతి ఒక్కరూ సక్రమమైన యూనిఫామ్ ధరించాలని, విధులలో నీతి నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు గుండా రాయితీ బియ్యం, గుడుంబా, గంజాయి తరలకుండా చర్యలు చేపట్టాలని మండల పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు వాటి వల్ల కలుగు అనార్థాలపై ప్రజలకు సవివరంగా తెలియజేసి చైతన్య పరచాలని తెలిపారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని, సిబ్బంది విధుల పై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలని, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ ను పరిశీలించి బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. స్టేషన్లో పెండింగ్లో ఉన్న రికార్డులు త్వరితగతిన పూర్తి చేసి ఛార్జ్ షీటు దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి ప్రణయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు




అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుబీర్ లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కందురు సాయినాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొనె కళ్యాణ్ లు హాజరై క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను ఇలాంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయన్నారు.


ఈ కార్యక్రమం లో కుభీర్ ఎస్ ఐ కృష్ణ రెడ్డి సంఘ పెద్దలు జాన్ శ్యామ్ లాల్,మధు,భాస్కర్, రతన్,విజయ్ రావు రతన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం




అమృత్ తెలంగాణ : ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని జన్నారం మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం పోనకల్ పట్టణంలోని రైతు వేదికలో ఔఓఔఈ (నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్) పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు. ఇట్టి పథకంలో ధర్మారం, చింతలపల్లి మరియు లింగయ్యపల్లె గ్రామాలకు సంబంధించిన 125 ఎకరాలు మరియు 2 సంవత్సరాల పాటు ఇట్టి పథకంలో భాగమైన రైతులకు ప్రోత్సాహకాలు, ప్రకృతి సాగులో పాటించాల్సిన పద్ధతులు, మెళకువల గురించి తోడ్పాటు అందించటం జరుగుతుంది. అలాగే జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా యాభై శాతం రాయితీ పై వచ్చిన వేప నూనెను రైతులకు అందించటం జరిగింది. వేప నూనె కావలసిన రైతులు మీ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలుపటం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మల్యాల త్రిసంధ్య ,దివ్య, సయ్యద్ అక్రమ్, లవన్ అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు పెంచండి



అమృత్ తెలంగాణ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో పల్లె దావకానాల పరిధిలో పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం, ఎమ్మెల్ హెచ్ పి లు అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలను తక్కువగా చేసినటువంటి 35 ఆరోగ్య ఉప కేంద్రాలు పల్లె దా వకానాల సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ సమీక్ష నిర్వహించారు. ఆభా రిజిస్ట్రేషన్ 10% కంటే తక్కువగా ఉండి అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలను చేయడంలో అలసత్వం వహిస్తున్న సిబ్బందిని మందలించారు. అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్ మధుమేహం క్యాన్సర్ లాంటి పరీక్షలను ప్రణాళిక బద్దంగా ఈ గ్రామాల వారీగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పిలు వారి వారి లాగిన్లలో నమోదు చేయాలని రాబోయే పది రోజుల్లో వారికి ఇవ్వబడిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. ప్రతి సిబ్బంది సమయపాలలో పాటిస్తూ విధులకు హాజరు కావాలని ఈరోజు ఈ సమావేశానికి రానివారిపై చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోఎన్సిడీ కోఆర్డినేటర్ వెంకటేశం, డి డి ఎం నారాయణ,

పృథ్వి, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ ,డి హెచ్ ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు వివిధ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, పల్లె దావకానాల నుండి ఎమ్మెల్యే హెచ్ పీ లు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్



అమృత్ తెలంగాణ : మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ పోలేపల్లి హేమలత లక్ష్మీనారాయణ ఉపసర్పంచ్ ఎంబరి నరసయ్య లు సందర్శించారు. పాఠశాలలో సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి వికాస్,వార్డు సభ్యులు విజయ, కారోబార్ కలీం, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడిగా మోహన్ రెడ్డి ఎన్నిక



అమృత్ తెలంగాణ: సర్పంచ్ ఫోరం బాల్కొండ మండల అధ్యక్షుడిగా జలాల్ పూర్ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి మంగళవారం ఎన్నికయ్యారు. మండల సమగ్ర అభివృద్ధి గ్రామాల పురోభివృద్ధి, ప్రజల సంక్షేమం మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫోరం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గుండేటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు తహసీల్దార్ శ్రీనివాస్,

రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ ఐ శైలేందర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్పంచ్ నల్గొండ పద్మ ఎర్రన్న, చిట్టాపూర్ సర్పంచ్ సట్ల ప్రవీణ్, బస్సాపూర్ పోలంపల్లి శ్రీనివాస్, ఇత్వార్ పెట్ సర్పంచ్ పాత్కాల లింబాద్రి, బోదేపల్లి సర్పంచ్ నీరటి రాజమణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశసేవ కోసం యువత ముందుండాలి



అమృత్ తెలంగాణ: యువత దేశ సేవ కోసం ముందుకు రావాలని జన్నారం మండలం తపాలాపూర్ సర్పంచ్ మురిమడుగుల కవిత అన్నారు. ఇండియన్ ఎయిర్ఫోర్స్లో ఉద్యోగం సాధించిన గుండ సాయి తేజను మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. దేశ సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ యువకులు సత్యనారాయణ రాజన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సమతా మూర్తి శ్రీ రామానుజం స్వామి వారి సన్నిధిలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ శ్రీ శ్రీ శ్రీ సమతా మూర్తి శ్రీ రామానుజం స్వామి వారి సన్నిధిలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ భక్తితో దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ చినజీయర్ స్వామి వారిని వారి ఆశ్రమంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ పవార్, సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు, బీజేపీ నేత ముస్తాపురి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్కంపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో లక్కంపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా గెలుపొందిన షెడ్మకి సుజాత గంగాధర్, ఉప సర్పంచ్ పూజ రాగే, వార్డు సభ్యులు దత్తు, ప్రవీణ్, కాత్లె రుద్రాక్ష మాల కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా చేరిన సర్పంచ్ మాట్లాడుతూ అధికార పార్టీతో అభివృద్ధి సాధ్యం అవుతుందని గ్రామ ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని తెలిపారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ లక్కంపూర్ గ్రామ పంచాయతీని మరింతగా అభివృద్ధి చేసుకుందామని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన తెలిపారులి ఈ కార్యక్రమంలో రోల్ మండ నూతన సర్పంచ్ తొడసం శంకర్, లక్కంపూర్ పటేల్ ఆత్రం సుంగూ, చించోలి పటేల్ దుర్వే లలురాం, సర్మెడి గంగారాం, భీం రావు కుడ్మేత,మా దేవరావు, కొడప ఆనంద్ రావు,ఆత్రం మారుతి,మాడవి సుంగు,ఆత్రం మనోహర్ తదితరులు ఉన్నారు

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహన ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైనసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హోస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్ప్ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫ్రైమ్ షో ఎంటెర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.






ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com